పీ ఠి క



ఆర్యవరులారా!

పోతనామాత్యునిచే రచియింపఁబడిన యాంధ్రభాగవతమును సర్వజనులు తెలిసికొనియున్నదే! ఈ "భాగవత కథలు" అను పుస్తకమం దందలి కథలఁ గొన్నిటి సంగ్రహముగా వ్రాసితిని. ఇందువలనఁ గథాభాగమున నభిరుచి గ్రోలుటయు గాక భాగవత ప్రబంధమున నీకథ లెట్లు వివరింపఁబడెనో యని యప్పురాణ పఠనము చేయుదు రనియు సద్గ్రంథ పఠనాసక్తియుఁ బుణ్యసముపార్జనయుఁ గూడ సమకూరు ననునదియు నా యుద్దేశము. పాఠశాలోపాధ్యాయు లీ పుస్తకమును తెలుఁగు విద్యార్థులకుఁ బఠనీయ గ్రంథము (Non detailed Study) గాఁ గూడ నియమించుటకును వ్యాయామ కాలములందుఁ జిన్న బిడ్డలు చదువుకొనుటకు నీ చిన్నపుస్తకము సర్వ విధముల నుపయోగించును. ఈ పుస్తకమును సకాలములో ముద్రించి యిచ్చిన ముద్రాలయాధిపతులకు నే నెంతయుఁ గృతజ్ఞుఁడను. చదువరు లిందలి పొరపాటులను క్షమించి దోసంబుల మన్నింతురుగాక!

మహేంద్రవాడ
15 — [illegible] — 3[illegible]

ఇట్లు విధేయుఁడు
[illegible]

శ్రీ గురుభ్యోనమః

భాగవత కథలు

క. "పలికెడిది భాగవతమఁట
పలికించెడువాఁడు రామభద్రుండఁట నేఁ
బలికిన భవహర మగునఁట
పలికెద; వేఱొండుగాథఁ బలుకఁగ నేలా"

—బమ్మెర పోతరాజు

—: ధ్రువుఁడు :—

సకలభువనములను స్వాయంభువమనువు పరిపాలనము సేయుచుండెను. ఆతని భార్య శతరూప. వారికిఁ బ్రియవ్రతుఁడు నుత్తానపాదుఁ డను నిరువురు పుత్రు లుదయించిరి. ఉత్తానపాదునికి సునీతి యను భార్య యొకతెయు సురుచి యను భార్య యొకతెయు నుండిరి. సునీతికి ధ్రువుఁ డనువాఁడును సురుచికి నుత్తముఁ డనువాఁడును కొడుకు లుండిరి. సురుచి యన్న రాజున కిష్టమెక్కువ. సునీతి యన్న నిష్టము తక్కువ. సురుచి పుత్రుఁడగు నుత్తముని యొకనాఁడు రాజు దొడపై నిడికొని లాలించునంత, ధ్రువుఁడును వేగము పోయి తన్నుకూడ రాజు నగ్లొనరింపుమని వేడెను గాని యతఁ డాదరింపకుండుటను సురుచి గాంచి, గర్వించి, "ఓ ధ్రువా! నా గర్భమున నేలపుట్టక పోతివి? తప్పక హరిని బూజించితివైన నా కడుపునఁ బుట్టుము" అని యెను. ధ్రువుఁ డట్లు నిరాదరణము నొందుటను తల్లి కెఱిఁగించి యామెతోఁ గలసి యింతసేపు దుఃఖించి జనని యనునీతి చెప్పినను వినక తల్లియాడిన వాక్యానుసారముగను పురంబు వెడలి త్రోవను నార

మునిగాంచి, యతను పోవలదని నీతిని గఱపినను వినక తత్త్వజ్ఞా నంబువడసి, తదాజ్ఞానుగుణముగ మధువనమునకు దారిపట్టి యందు గల యమునానదీస్నాతుఁడై హరిం గూర్చి యాఱు మాసంబులు తపంబు జేయ, నా హరియుఁ బ్రత్యక్షమై తపంబునకు మెచ్చితినయ్యు నశ్వరంబుగాని ధ్రువక్షితియను పదం బిచ్చితి ననియుఁ బునరావృత్తి రహితమోక్షం బొసంగితి ననియు నింక నిఱువదియాఱువేలయేండ్లేల వలసి యున్నదని చెప్పి పోయెను. అంత నతఁడు దన పురంబునకు మఱలివచ్చి యుండతిచేతను గౌరవింపబడెను. భ్రమి, యిల అను భార్యలఁ బెండ్లాడి సుతులఁ గనునంత, నవివాహితుండగు తద్భ్రాత మృగయార్థంబు వనికిఁ జని యొక యక్షునిచేత మృతినొందెనన్న వార్త విని ధ్రువుఁడు యక్షులతో యుద్ధము చేయ నరిగెను. పుత్రమరణ వార్త వినిన సురుచి వనంబునకేగి దావానలంబున మ్రగ్గెను. పితా మహుండగు స్వాయంభువుం డతనిట్లు రణమున మ్రగ్గవడి జూచి సహిం పక యతనితో భక్తిపనుపార్జన కిట్టి చెయిదములు కూడవని చెప్పెను. ధ్రువుఁడు నారాయణ సాక్షాత్కారకాలంబునఁ గామితార్థంబు లడి గితిఁగదా యని మనంబున విన్నఁదనంబున నుండెను. ధ్రువుఁడు సంగరం బుడుగునంతఁ గుబేరుం డతని డాయంజని "నీ తమ్ముని యక్షులుగాని యక్షులు నీ తమ్ముని గాని వధింపలేదు. సర్వకారణుండగు భగవాను నెఱిఁగి వరంబు బడయుము" అని చెప్పి పోయెను. ధ్రువుండు నిజపురం బున భూసురులకు భూరిదక్షిణ లొసంగుచు నధ్వరంబులు గావించి రాజ్యంబుఁ గొమరునకిచ్చి తాను బదరికవనంబున ఘోరమైన తపంబును జేయుచుఁ దత్సమాధిని దానుండునెడ, హరికింకరులచే నాహూతుఁడై మహానందంబైన విమానంబెక్కి సూర్యమండలముపైఁ గల వైకుంఠనిలయమును బొందెను. ఇట్లు పంచవర్షవయస్కునకుఁ గలి గిన తపోనిష్ఠ వానికి దుదకెట్టి మహద్దశను సమకూర్చెను.



—: వేనుఁడు: —

వేనుఁడు ధ్రువుని వంశంబువాఁడు. ఈతని తండ్రి యంగుఁడను పాముఁడు. అంగుఁడు రాజై యుండునెడ నశ్వమేధం బొందఁ దలిపెను. యథోచితముగ ఋత్విక్కులు దేవతల నాహ్వానముచేసి నను హవిర్భాగమునకు రారైరి. యజమానునకు వారలీ సంగతి యెఱుంగ జేసిన నాయంగుఁడు సదస్యుల నడిగి దాని యుదంతము దెలిసికొనెను. "పూర్వభవకృత దురితంబున నైన సంతానలేమి యిట్టుల జేసెను. కాబట్టి పుత్రకామేష్టి గావించి పాయసంబు నీ భార్య గొనవిమ్ము. అద్దాన సంతానభాగ్యమందవు గమ్మ"ని హోతలు సెప్పిరి. అతఁ డట్లు సేసి సంగమవిశేషంబున నతని భార్య యగు సునీథ గర్భంబుఁదాల్చి క్రమంబునఁ గొమరు నొకనిఁ గన నతఁడు వేనుఁడయ్యెను. అతఁ డధర్మ మార్గప్రవర్తియు, ప్రజక్లేశదాయకుండునై పెరిగెను. మృగములఁ బొలియించుచుఁ దన యీడువారలనుఁ బహుప్రాయులై క్రీడాస్థలిఁ జంపఁదొడఁగెను. తండ్రియగు నంగుఁడు చతుర్విధోపాయముల నతని మందలింపఁజూచెఁ గాని కార్యము గనక తల్లుల కడుపుచేటుగ నిట్టి పుత్రుఁడు బడయుటకంటె ననపత్యతయే శ్రేష్ఠంబయ్యెనని యాఁ గుపుత్రునివలన నభ్రష్టయు నధర్మమును, లోకనిందయు, మనోరోగ మును బ్రాపింప, వార నొక్క సుపుత్రునిఁగని యెంచి, మోహంబు వీడి దుఃఖభాజనంబగునట్టి గృహమును వదలుటుత్తమమని తలంచి, గృహమును భార్యను బ్రజలను నర్ధరాత్రమున నొరు లెఱుంగకుండ విసర్జించి యడవికిఁ బోయెను. ఎల్లరు నద్దాన దుఃఖించుచు గొంతవడికి రాజు లేని రాష్ట్రమున జనులు బహుతుల్యులై వర్తింపుదురు, భృగ్వాది సంయమీంద్రులుగ్రశాసనుండగు వేనుని దల్లి యానతినిఁ బట్టంబుఁగట్టిరి. వేను డుర్బుద్ధియై సుజనుల కపరాధము గావించుచుండెను. విప్రులను జంపెదనని భేరి మ్రోయించెను. ఒకచోఁ జోరుల వలనను

వేనోచోఁ రాజు వలనను వేతన లందవలసె ననియును, భయము నరాజకంబు వాప్రించె ననియు, లోకరక్షణార్థై స్వయముగా రాజును హిత మాచరింప వేడుద మనియు, నంగీకరింపని వాఁడు తుంటరియగు నాతని తేజోనలంబున దగ్ధపటలుం గాఁ జేతమని యా నిటుల మునులను దివిజు లెంచి వేనితో రాజధర్మముల నెఱుక పఱచిరి. వేను డంగుల కియ్యకొనక తన్నే భగవంతునిగ నెంచుకొం దనుటంత వార లుగ్రులై యిట్టి యుర్వీపతివలన కీడు వాటిల్లు నని క్రోధానలోపేతులై చచ్చునట్లు శాపంబిడిరి. ఆతని వంశముకొఱకుఁ గళాసు దగు వేనుని కాయంబును మధింప నా మునులు తత్కళేబరోద్గతంబగు నొక మిథునంబు గాంచిరి. నారాయణాంశమున బుట్టిన యతడు పృథుడును లక్ష్మీకటాక్షమున నైన నా స్త్రీ యర్చియు నన విలసిల్లి యొకరొకరు పెండ్లాడిరి.



—:పృథుచక్రవర్తి:—

ఇతని నాదిరాజందురు. పైనఁ జదివిన పృథుడే యితడు. పరమాత్ముడే గనుక యథావిధిగ రాజ్యపాలనము చేసెను. బ్రాహ్మణబృందములచే రాజ్యాభిషేకము నంది యితడు సారముదక్కిన భూమి వలనఁ దగినంత యాహారము లభింపక క్షుదార్తులై యేడ్చుచుఁ దన యొద్దకు వచ్చు ప్రజానీకముల నుపలాలించి, యొకనా డుదయాద్రి పర్యంతముగల తనరాజ్యమును పలక్షింప, ధరాచక్ర ప్రదక్షిణార్థమై మణిస్యందన మెక్కి బయలుదెడలెను. ధనుర్ధారుడై సక్రోధుండై, శాత్రవభీకరుండైన యతనిం గాంచి, మేదిని గోరూపమునఁ బ్రకంపిత యగుచు బరుగిడ, దాని వెనుక నితడును వధింపబోవునటులఁ దఱిమెను. అబలలఁ జంపుట తగదని మేదిని హెచ్చరింప, నాతఁడు

పృథు చక్రవర్తి

"భూతదయ లేక నోషధులను నీలోనడంచికొని పాలు చేపని గోరూపమునఁ దాల్చియుంటకుఁ బ్రజలు నిస్తేజులగుదురు గావున శాసనోల్లంఘన శిక్షకుఁ బాత్రురాల వయ్యెద" నన, నా ధారుణియు దీనయై "నీవు హరి యని నే నెఱుంగుదు. నన్ను మన్నించి జారచోరగ్రస్తమై యన్నంబులు లేని యీ కాలమునఁ గడుం గృశీభూతనై యోషధుల నాలో నడంచికొని, తత్సారము ప్రజ లొందకుండఁ జేసితిని. నాకొక లేగ (వత్సము) ను, సుదోహనపాత్రను, దోగ్ధను గల్పించి నాకు బలము ప్రసాదింపుము. అంతట నోషధులు పుడమిని నిలువగలవు" అని చెప్పెను. మనువును దూడఁజేసి తన పాణితలంబు దోహనముగఁ జేసి తాను దోగ్ధయై, తేను సకలౌషధంబులఁ బితికెను. అంత మునులు బృహస్పతి వత్సకంబుగా ఛందోమయక్షీరమును, పితృదేవతలు సూర్యవత్సకంబుగా నామపాత్రంబునఁ, గవ్యంబను దుగ్ధంబు నిట్లు వారు వారు ప్రియకామితంబులఁ బొందిరి. అతండు ప్రజలకుఁ దండ్రియు జీవనప్రదుండునై యింతకు మున్నున్నదు లేని గ్రామములను బట్టణంబులను గ్రొత్తగాఁ గావించెను. రాజర్షియగు నవ్వైన్యుండు శతాశ్వమేధంబు బ్రహ్మావర్త దేశమంగలి మనుక్షేత్రమందు, సరస్వతీ నదీతటంబున మహోన్నతి నొనర్చెను. అమరవిభుడగు నింద్రుం డయ్యది సహింపక, నూఱవ యాగంబున హరిసేనాపరుండగు పృథుని యజ్ఞశాలను పాషండుని తెఱంగునఁ జొచ్చి యజ్ఞహయమును హరించి యేగి కేగెను. అయ్యది యజమానపుత్రుండు చూచి యింద్రుని వెన్నాడెఁ గాని యాతనిపై సాయకంబులు బ్రయోగించుట ధర్మమని మిన్నకుండుట నత్రిమహాముని జూచి, వైన్యున కిది కనుసన్న నెఱింగించెను. అంత పృథువు బాణంబు గైకొని యింద్రునితో ఢీకొన నాయింద్రుం డంతర్ధానంబు నొంద, యజ్ఞపశువును శాలకు గొనివచ్చెను. తిరిగి రూపు దాల్చిన యాశక్రుని ఢీకొన బృథుడు జూచు నెడ; బుత్విక్కు లిది

సమయము గాదు; కర్మవిరుద్ధమని హితవునుడువఁ జతుర్ముఖబ్రహ్మ యాతని యవతార విషయమును జ్ఞప్తికిఁ దెచ్చెను. అన్నమున నారాయణుడు ప్రసన్నుండై "యింద్రుని క్షమింపుము. నీవు నూనవుండవైతివి గాన దేహాభిమానమును, భూతద్రోహచింతయు సహజంబులయ్యెను హరిభజన తప్పరుల కట్టివి కూడ దని" యియ్యఁ దత్త్వబోధఁ గావించెను. పృథుండతనిఁ గని గోపియాడి భక్తులను వరములు గోరుకొమ్మని వారల నింకను మాయను ద్రోతువనియును భక్తిశ్రేష్ఠులయ్యెది యుత్తంగి కర్మంబుల నొల్లరఁ యు నాతనిఁ బ్రశంసించెను. పురంబునకు మఱలి వందిమాగధులవలనను బౌరజనంబులవలనను బ్రస్తుతి వడసెను. వైష్ణవభూసురాళిఁ దక్క నన్యులకు దండధరునివలె నత డేలుచు నొకనాడు దీర్ఘసత్రంబనెడు సభ జరిపి యెల్లర సముచిత సత్కారంబులఁ దనిపి, లేచి నిలువంబడి రాజధర్మములను జెప్పి యట్టులఁ దానేలుచున్నాడననియు, పాషండత తప్పనియును, హరిభక్తి శ్రేష్ఠంబనియును, హరి యజ్ఞరూపమై విశ్వంబునఁ బ్రసిద్ధినొందునని యుఁ దా నవతార మెత్తిన ది యుద్బోధనకనియు, బ్రాహ్మణపదాంబుజరేణువు లర్థిఁ గొల్తుననియు, బ్రాహ్మణుడు లెనకుఁ గూడ దేవుడనియు, లోకులు భూదేవులనదగు బ్రాహ్మణులను గొల్వవలయుననియు, వేదముఖులగు బ్రాహ్మణుల భజనవలన సకల సంపదలు బ్రాప్తినొందుననియుఁ బలుకులుగాంచి పితృదేవులు ద్విజోత్తములు నాతని మిగుల నభినందించిరి. పృథునికడకు సనకాదు లొకపరి యే తేర, వారలయొద్ద వైరాగ్యంబువడసి వారలు బ్రహ్మసుతులనియు, సర్వవస్తుసముదయంబు బ్రాహ్మణాధీనమే యనియు, వేదాశాస్త్రవేదియగు విప్రునకు భోజనవసనదానంబులు స్వకీయంబు లగుననియు, క్షత్రియులకు బ్రాహ్మణానుగ్రహమునగాని వస్తుస్వాతంత్ర్యమే లేదనియు, నంజలియె గురుదక్షిణగా గైకొనుడనియు సపనయోక్తుల వారిఁ

జనించి, భార్గవుఁడగు శక్తివలనఁ బడసిన యేవురపుత్రులం దగ్రజుండగు నిజతనూజునిపై రాజ్యభారంబు మోపి, శ్రీరామరాజ్యంబు దాఁజేసి నన్నటుల నాసిఁజేరి, నిజభార్యాసమేతుఁడై తపోవనంబునకరిగి, నన తుఁడు మార్గోపదేశానుసారంబుగఁ దపంబుచేసి, యంతంబున జ్ఞాన వైరాగ్యంబులఁ దనుఁబాసెను. అప్పు పరమసాధ్వీమణియగుట, నా థున కుదకదానక్రియ నొనరించి, చితిఁ బేర్చి, పతిపాదకమలంబుఁ జిత్తమున నిలిపి, నాథప్రేమముతోఁ బాటు శిఖిఁ బ్రవేశించి యనుగమ నము నొంది, యచ్యుతలోకంబు, ననుపమభోగంబు నందెను.



—:భరతుఁడు:—

భరతుఁడు ధ్రువుని పినతండ్రియగు ప్రియవ్రతుని వంశంబు వాఁడు. ఋషభునికి గల నూర్వురు సుతులలోఁ బెద్దవాఁడు. ఇతని పేరనే మనదేశము భారతవర్షమనఁబరఁగెను. ఋషభుఁడు నారాయణాంశసంజాతుఁడై కొడుకులకు దైవచింత నుపదేశించెను. భరతుఁడు పంచజని యనునామెను బెండ్లాడి, సుమత్యాది సప్తపుత్రులఁ బడసెను. అతఁడు గర్మంబుల నీశ్వరాయత్తంబుగఁ జేయుచుఁ బెక్కధ్వరము లొనర్చి యధిక ధర్మాత్ముఁడై ధారుణిఁ బాలించెను. వాసుదేవుని యందధికభక్తి గలిగి యాబదిలక్షల వేలేండ్లు రాజ్యపాలనము చేసెను. పితృపితామహార్జితమగు ధనమును యథార్థంబుగఁ బుత్రులకుఁ బంచి యిచ్చి, సంపద్యుతమగు గృహంబుఁ బాసి పులహాశ్రమంబుఁ జొచ్చెను. అచ్చోట నేకాకియై శ్రీహరి నెంతయుఁ బూజించెను. నిశ్చలభక్తితోఁ నటుల బరమేశ్వరుని ధ్యాననిష్ఠ నుండుచుఁ దత్పరిసర గండకీనదీతోయంబులఁ గృతస్నాతుఁడై యంతఁ బ్రణవంబుచ్చరింపుచుండునెడ, నిండుగర్భిణియగు నొకహరిణి (లేడి) జలార్థి

నై యాయుదకంబులకొఱకు వచ్చి నీరంబులఁ ద్రావు నవసరంబున మృగరాజొకటి చేరువనుండి చేసిన సహజగర్జన విని, స్వభావ భీతచేత స్కంధమై భయంబునుమడింప, గర్భంబు తొలఁగి విగళితమై జలంబుల దేలుటయు, హరిణి యెగురెగిరిపడినందున మృతినొందుటయు జరిగెను ఆహరిణపోతంబును జలంబుల భరతుండు గొని పుణ్యవత్తరమగు నాశ్రమమున గొనిరాఁ గొన్నిదినంబుల కయ్యది యవయవస్ఫూర్తి నొంది యిటునటు బరువెత్త నారంభించెను. భరతుఁడు తొల్లింటి హరిసేవాప్రకారంబును మృగలాలనాసక్తతయుండే మఱచి యెల్లప్పుడు నది తనయొద్ద యుంచుకొని తన్మయుండై పోయెను. శరణమని వచ్చిన జంతువులు గాచిన, శుభ మొదవునని మునులవలన మున్ను విన్నమాటలు దీని కంతకు గారణ మయ్యెను. అది యెటకేని పోయిన దానికొఱకు చింతపడి దుఃఖించుచుండెను. పూర్వకర్మవశంబున యోగభ్రష్టతం జెంది, యితరజాతిదైన హరిణంబునఁ బుత్రభ్రాంతి నొందియుండె, నవసానకాలంబు ప్రాపించునంత హరిణస్మరణాత్మంతకునెవ, నతడు హరిణీగర్భమున జన్మమెత్తవలసి వచ్చెను. అంత హరిణావస్థయుండుఁ దాను యోగబలంబునఁ బూర్వస్మరణ లభించి, మృగవినోదకర్మంబునఁ బడసినదానికై వగచుచు శ్రీహరి యందలి నిష్కళంకమైన భక్తి తన్ను పునరావేశంబునొంద, మృగదేహత్యాగార్థియై పులహాశ్రమంబు దరినున్న యా నదీతోయంబులనే మృగత్వకారణము పుట్టినచోటను మునింగి యసువులు దొరంగెను. హరిణదేహం బట్లు విడిచినపిమ్మట నత డాంగీరసుడను గుణగరిష్ఠుడైన బ్రాహ్మణున కాత్మజు డాయెను. ఆంగీరసుని కనిష్ఠభార్య కత డొకడును ప్రథమభార్యకుఁ బుత్రనవకము నుండిరి. భరతుం డీ విప్రజన్మంబున నన్యజన సఖత్వము జన్మాంతర హేతుభూతమని గుర్తెరిగి, కర్మబంధములు హరిస్మరణంబున నంటనీక తానొక మత్తుడును జడుడును బధి

దినిపోలెఁ బరిణమించుచుండెను. జనకుండును జననియు వాత్సల్యంబున నీతని బెంచుచుండిరి. చౌలోపనయన సంస్కారంబులందీర్చి శౌచాచమనాధ్యయన వ్రతాదుల నతఁడు దండ్రివలన నిచ్చలేకుండినను లోకసంగ్రహార్థముగాఁ గఱచెను. జననీజనకులు కాలకాలమున గతాసులు కాఁగ, బ్రాహ్మణకుమారుని సవతితల్లి కొడుకులు గృహకర్మంబుల నీతని నియమించిరి. ఉన్మత్త, జడ యని ద్విపాదపశువులు తన్ను బిలిచినప్పటికిని దేహాద్యభిమానంబుల సేయక, నియుక్తకర్మల ఫలాపేక్ష సేయకయ యాచరించుచు, బ్రహ్మవర్చస్సమన్వితుండై యొడలిపై బట్ట నెఱుంగక యోగసిద్ధి వృత్తిఁ బొందుచుఁ గర్మయోగమున బరుల వలన నాహారముం గొనుచుండఁ దమవా రాతని వ్యవసాయకర్మమందు నియోగించిరి. నూక, తవుడు, తెలకపిండిపొట్టు మున్నగు వానిని గూడ వారు న్యాయము చేయుచున్నారనియైన నెంచక నమృతతుల్యముగ నెంచుచు భక్షించుచుండెను. ఇంతకు గారణము శ్రీహరి చరణారవింద సేవామృత ప్రాశస్త్యాంగీకారమే. చేను కావలి యుండునెడ నొక్కనాఁడు సంతానప్రాప్త్యర్థమై కాళికాదేవికిఁ గొనిపోవ నెంచిన పురుషపశువొకటి చెదరిపోగా, వృషలరాజు భృత్యులు రాజశాసనంబున దదన్వేషణార్థంబు బయలువెడలి దాని నెందు గానక వీరాసనాసీనుండై హరినాత్మఁ గీలించెడి యీ విప్రయోగినిఁ గని యాతని రాజుకడకుఁ గొంపోయి, మృష్టాన్నంబును, ఫలాహారంబులను తెన్నగాఁ గుడువఁ బెట్టి, యాలయంబున కీడ్చుకపోయి యాసీనుం గావించిరి. అంతట వృషలరాజు కరవాలంబు నభిమంత్రించి దేవికి బలి నీయ నాతని నొక వ్రేటున జంపనుద్యుక్తుండై యెత్తుచుండ, భద్రకాళి నిర్వైరుండును బ్రహ్మసుతుండును, తేజోశాలి యగు నాతని హింసించు వృషలుని ధరణీసురు లవధ్యులనియును, విప్రఘాతోన్ముఖులు దండార్హులనియు హరిభక్తులు సురక్షణీయులనియుఁ జాటుటకో యన

వెల్లు భృత్యసహితంబుగఁ బడఁగూల్చి వారల శిరంబులఁ గొనెను. హరిభజనానిర్వృతుండగు నా విప్రుఁడు క్రమ్మరఁ జేను కావలి యుండు కొన్ని హాయనములకు సింధుదేశాధీశుండగు రహూగణుం డను వాడు ఇక్షుమతీతీరస్థ కపిలమహామునిసందర్శన లబ్ధవిజ్ఞాన సముపార్జనార్థమై పల్లకి నెక్కి యా మార్గమునఁ బట్టి పోవుచుండ, దానిని మోయుటకు బెస్తవాఁడు విప్రునిఁ జూచి యాశిబికయును తమతోఁ బాటు మోయుమని [illegible] నత డట్లొనర్చెను. లోనున్న జనపతి పల్లకి మిట్టపల్లములుగఁ జనుచుండుటను గనిపెట్టి, యేమది యని బెస్తలపై నిష్ఠురంబులాడ వారలు దీనికి కారణము విప్రుడనిరి. తాను వృద్ధాప్యమున నుండి, యోగాఢుండగ శరీరాభిమానంబు వాసిన యావిప్రుని వక్రగతి కాఁగలేక భూవిభుఁడు పల్లకినుండి దుమికి యాతని శిక్షింతునని చెప్పెను విప్రుఁడు [illegible], దేహవిముక్తి నెఱిగిన వానికి యాతనిశిక్ష వ్యర్థమని చెప్పెను. విప్రుడు యోగవేత్తయని తెలిసికొని యాతని నెంతయుఁ గొనియాడి తత్త్వవచనంబులఁ దాఁజేసిన యపకృతిని క్షమింపుమనియు, నాతనియొద్దనే తాను బోవనున్న కార్యమును సిద్ధింపజేయుమనియుఁ బ్రాంజలి యొనర్చెను. విప్రుఁడు తాను పూర్వ జన్మమున భరతుడై పిమ్మట మృగమైన తెఱంగులును, పరమ భాగవతుల సేవ తపోదాన వ్రతయాగాదులకంటెను మిన్నయనియు, సంసారాటవిని జీవుని [illegible] యు, మాయచే రాజభావంబు విడిచి, సర్వభూతమైత్రితో జితేంద్రియత్వము నొందుమనియు హితము నుద్బోధింప, నా నృపాలుండును విప్రునివలన నిజభక్తి వృద్ధిఁ గాంచెననియు, విప్రవరుండు యోగీంద్రు లవధూత వేషమున సంచరింపుదురనియు, విప్రులఁ జిన్న పెద్ద లనక నెల్లరకు నతులొనర్పవలెననియుఁ బ్రస్తుతించెను. భరతునికి విప్రజన్మము కడపటిదై యుండెను. నారాయణునకు నమస్కారంబుచేసి భరతుఁ డా మృగ

రూపంబును బాసెను. అట్టివానికి మోక్షము కరతలామలక మని వేఱుగఁ జెప్పనేల? ఈతని వెనుకనే మనదేశము భారతవర్షమనఁ బఱగెను.

—:అజామీళుడు:—

ఇతఁడు భూదేవకులంబునఁ బుట్టెను. దాంతుఁడై, శాంతుఁడై క్షమ వినయాది సంపన్నుఁడై శాస్త్రాధ్యయనశీలుఁడై, సదాచారగతిను నడిపెను. అంతట నీతనికి వివాహము నయ్యెను. మోహంబునను శీలంబునను మహాశయయగు కన్యనొకతెఁ బరిణయమాడెను. ఆమె తనయెడల నెంతయో మక్కువగా నుండెను. అజామీళుఁడు కోటిసంఖ్యకెక్కుడు జన్మంబులఁ బుట్టి యందందు నిజకృత పాపసమూహయుంబులఁ బాంద్రోలెను. ఈ జన్మమునఁ గూడఁ బ్రథమదశలో సదాచార సంపన్నుఁడు, సచ్చిదానందమూర్తిస్వరూపుఁడగుటను శోభిల్లెను. ఈ శోభకు యవ్వనశోభ మఱింత తేజంబు సమకూర్ప, సద్యోపవిశేషము గాఁగ, నజామీళుండు పితృనిజ్ఞను గుశములు సమిధలు పూవులు దేఁగ వనికేగి తిరిగి యేతెంచు సమయమున, మద్యపానమునఁ బొక్కబలిసిన యొక వృషలితో నొక విటుడు రమించుచుండఁ గాంచి, యీతనికి నీదుర్బుద్ధి యంకురించెను. దారుణ మోహాంధకారమాలిని నావురించెను. తరుణులరోతలు దవిలి భోగించవలెనను నాసయును కుటిలతయు నెచ్చెను. వృషలినట్లుఁ జూచినదే తడవుగాఁ గ దాసి నామమగు లీలావతి యను పదమునే స్మరించుచు దాసిని బొందెను. పావనులగు జననీజనకులను బెద్దలను దిక్కులేనివారిని నానాహింసలు పెట్టి బారద్రోలి, కృతఘ్నుఁడై శోభనకరులగు బంధువుల నుత్తమకులాలగు పతివ్రతాలని వృషలియందలి యనురాగాతిశయమున విసర్జించి, యయ్యో

ధయురాలి యింట వసియించుచుఁ, బిత్రర్థములు దానిపాలుజేసి, కులమును గోదావరిం గూలఁద్రోసి, పాపవచనంబుల బల్కుచు, సదాచారముల వీడెను. ఇట్లు దానిని మఱిగి, యనాథకోటికి బాదెలు బెట్టుటాదిగాఁ బంచమహాపాతకోపేతుఁడై, మందభాగ్యుఁడై, రచ్చల కెక్కి, తలవంపులఁ బొంది, నిందలపుట్ట యగుచు, దారుల గొట్టి సర్వవిధముల నీతివిదూరుఁడయ్యెను. దాసీకుటుంబభారమును వహించి సప్తవ్యసనంబులఁ బాపకర్ముఁడై, పదిమంది కొడుకులను దానివలనఁ బొంది చిరకాల మిట్లు గడచినపిదప, నాత డెనుబదెనిమిదేండ్ల వృద్ధుఁడై, అవయవపటిమదక్కి, పిన్నకొడుకగు నారాయణాన్వయుపైఁ గరంబు ముద్దుగాఁజూచుచుండెను. ఇంతలో మృత్యుకాలము ప్రాప్తమై యుండు నయ్యెడఁ జిన్నకొడుకును బిలచినట్లుగ "నారాయణా" యని సంబోధించెను. యమకింకరులు, చేతఁ బాశముల ధరించి, యుగ్రరూపులై యాతని తనువునుండి వెలికి దీయుచుండ, విష్ణుభటులు నారాయణ నామోచ్చారణ నేగుదెంచి, పాశబంధంబులు దెంచి బలిమిని వారి పారద్రోలి యదల్చిరి. యామ్యులిదేమికతమని వారినడుగ సకల పాపహరమగు హరినామసంకీర్తనవలన నరకవిముక్తుం డయ్యెననియు నెఱుఁగక జేసిన పాపమనియు జెప్పి వెడలిరి. యమధర్మరాజునకు భటులీ యుదంతకారణము నడుగ భాగవతులదరికి వెడల వలదనియు నావని విష్ణుకింకరులదనియును హరిస్మరణము నొకసారియైన చేయనివారిని ధూర్తులను మాత్రమే యింటటినుండి తెండని చెప్పెను. అజామీళుడు భీతిదొరంగి యసువులనంది పశ్చాత్తప్తుఁడై భాగీరథీతీరంబునకేగి హరికింకరుల నెదఁదలచి, సమాధిని గళేబరంబు విడిచి యాహూయమాన విమానమునెక్కి వైకుంఠమున కేగెను.

—:చిత్రకేతుడు:—

చిత్రకేతుడు శూరసేనదేశములకు భర్తయై, ప్రశాంతముగఁ బాలనం బొనర్చుచుఁ గోటి భార్యల నియమించుకొని యొకరివలనను సంతానంబు గనక, యతి దుఃఖితుఁడగుచు నుండ, నరుదెంచిన యాంగిరసముని హితంబులను బుత్రకామేష్టి వేల్చి యగ్రమహిషి యగు కృతద్యుతికి యజ్ఞశేష మీయ నామె గర్భవతియై సుపుత్రుని గనెను. తక్కిన భార్యలు వానిం జూచి సహింపనోల్లక కృతద్యుతి యందు రాజు బద్ధానురాగుఁడగుట జూచి యా బాలుని కన్నంబున విషంబిడిరి. బాలుఁడా యన్నము దిని మృతుండయ్యెను. కృతద్యుతి చాలా విచారించెను. మృతకళేబరముయొద్ద రాజు పడి దుఃఖించుచు నేడ నాంగిరసుఁడు రాజుతో విచారింపఁబనిలేదనియు భూతంబులకు జనననిరయంబులు సహజంబులనియుఁ జెప్పెను. నారదుండు వచ్చుటకు వచ్చి యోగబలంబున మృతబాలుని సజీవునిగఁ జేసెదను చూడుమనియట్లు జేసి యాతనివలనఁ దత్వవాక్యములుపలికించెను. సప్త రాత్రంబులు బఠియించెడు మంత్రరాజము కైవల్యప్రదమగుననియు మృతినొందినవారికై వగచు టేలయని హెచ్చరింప రాజు సంతుష్టుండై బాలుని కుత్తరక్రియ ల్గావించి యమునాస్నాతుండై నారాయణమంత్రంబు వడసి, తదనుష్ఠానుఁడు గాఁగ, హరి ప్రత్యక్షమై మెచ్చి సిద్ధాదుల వలన విమానము బంపెను. మార్గమున దుర్గను దొడపై నిడుకొని నిండుసభలో నున్న శివుని జూచి గేలిసేయ దుర్గ విని రాక్షస యోనిం బుట్టుమని శపించెను. త్వష్ట సేసెడు హోమంబున వృత్రాసురుడై ఇంద్రుచే మడిసి స్వర్గం బలంకరించెను.

—

—: ప్రహ్లాదుడు :—

ఇతఁడు భక్తులలో మేటి. హిరణ్యకశిపుని సుతుఁడు. రాజపుత్రుఁడు. తల్లి గర్భమునందే నారదువలన భక్తియోగంబు వడసి భార్గవుల విద్యను గఱచి హరిసేవాపరుఁడై యుండు కొమరునిఁ గని తండ్రి దుఃఖించి కోపించి యితని బెక్కుబాధల పాలు గావించెను. తన తమ్ముని వరాహరూపంబున వధించిన శ్రీహరి నితఁడు స్మరించుట కిచ్చగింపక, యేవిధమున నితఁడు మరణము నొందమిఁ గాంచి తుయ్యాది తన మరణ సూచనమని తెలిసికొన్నను హింసింపుచుమని బిడ్డ నడుగ శ్రీహరి నరసింహావతారంబు దాల్చినఁ జూచి యాతనితోఁ బోరునప్పు డాతని చేతులలో మడిసిన రాజుం గాంచి ప్రహ్లాదుఁ డద్దేవుని స్తుతింప, నాతఁడు వరము గోరుకొమ్మన, నతఁడు పరమేశ్వరదాస్యమును కోరెను. మోక్షపదంబును వాగ్దానము నొంది, మనుమఁ డగు బలితో వామనావతార మప్పుడు సుతలంబునకుఁ జనెను. అక్కడ చక్ర మొసంగఁబడి సురక్షితముగ నున్నాడు.

—— •

—: రంతిదేవుడు :—

ఇతఁడు చంద్రవంశపురాజు. దుష్యంతుని పుత్రుఁడగు భరతునికిఁ బోషకకుమారుండగు భరద్వాజునకిఁ బౌత్రుఁడు. తన విభూతి యంతయు దీనులకై వినియోగించి బహు కుటుంబీకుఁడై, పేదయై ధైర్యయుతుండై, కూడు నీరు లే కధమవృత్తి నుండెను. ఒకనాఁడు తయంబున నలుబదెనిమిది దినంబులు గడచిన యనంతరంబున నొకచోట నెయ్యి పాయసంబు నీరు తనకు లభించెను. తనవారలకు కూడఁ గొంత మిగిలింతమని యెంచి, యాకలిబాధ యెక్కువ యగు టందునఁ గొంత భుజించుటకు గూర్చుండెను. అతఁడు హరిపాదసేవా

తత్పరుఁడు. అతని ధైర్యంబు బరీక్షసేయనెంచి యతఁడు కుడుచు నపుడు విష్ణుమాయచే భూసురుఁడై యొకపరియును, శూద్రుఁడై యొకమారును, కుక్కయై యొకమారును వచ్చి యన్నంబంతయు నడుగుటయు నాతనియొద్ద నొక యుదకంబు మాత్రముండఁ, జండాలుండు వచ్చి దాని నడుగ లేదనక యిచ్చి ప్రాణములఁ బోయిన యారాటమునఁ బోయినదని యెంచునంత బ్రహ్మాదులు మెచ్చుకొని నిజస్థితి నతని కెఱిం గించిరి. వారి నతఁడేమియు నడుగక నారాయణభక్తిగోరి నారాయం దరించి పరముఁ బొందెను. ఆ రాజర్షిని గొల్చువారు నష్టెరి.



—: అంబరీషుఁడు :—

ఇతఁడు క్షత్రియుఁడు. మహాభక్తుఁడు. అఖిలవిభవంబుల మొదలి సంగమును విడచి రాజ్యముచేయుచున్నను రాజతపస్వియై వైష్ణవార్చనలందును బహు అశ్వమేధములందునను గాలంబు పుచ్చుచు భూసురులకు గణుతింపరాని దక్షిణలు పెట్టుచుండెను. భక్తిపరవశుఁడై యతఁడుండు నొకప్పుడు పురుషోత్తముఁడు చక్రంబిచ్చినట్టులాయెను. భార్యం గూడి యొకపరి గార్తీకమాసంబున ద్వాదశీవ్రత మాచరించి, కడమ రెండురోజులు బస్తుండి యా నాఁడు విప్రులు దిని లేచియుండ, దా నొక్కఁడు బారణంబుసేయ నుద్యోగించెను. దుర్వాసుఁడు వచ్చింపు నూహాతో నతిథియై కేగి, గొరవముల నంది స్నానంబుజేసి వచ్చెద నుండుమని గంగ కరిగినప్పుడు ఈ భూసుర పారణాంబు మానిన వ్రతభంగ మగునని యుదకంబుఁ ద్రావ, నా సంగతి యెఱిఁగి, ముని యుగ్రుఁడై వచ్చి యతనిపై నాల మహాకృత్యను బనిచెను. అంతట హరి చక్రం బేతెంచి నివారించి యతని నా ల్లోకంబులఁ దఱిమెను. విష్ణు వతనితో నది తప్పని యనను, సాధువగు నంబరీషుని వేఁడుమన నతండు వచ్చి దండమొనర్పఁ జక్రానాతఁదొరగెను. అంబరీషుఁడు ముక్తినందెను.



—:కుచేలుఁడు:—

ఈతడు విప్రుఁడు. కృష్ణుని బాల్యసఖుఁడు. హరిసేవాతత్పరుఁడు. దారిద్ర్యము తన్నెంత బాధించినను నితరుల నిబ్బందిపెట్టక యదృచ్ఛాలాభసంతుష్టి నొందు సపరసంతోషి. శ్రీకృష్ణునికడకేగి దారిద్ర్యబాధఁ బాపుకొని యాకటిచిచ్చుచేఁ గృశించు శిశువుల యసువులఁ గాపాడుమను, సాధ్వీమణియు వంశాభిజాత్య యగు నిజభార్య పలుకులుం గని, విపద్దశయందున్న అతనిభక్తు నతడు రక్షించునని నమ్మి, కష్టమునను భిడియము నా ద్వారకం బ్రవేశించి, తోడనున్న యడుకుల మూటఁగట్టుకొని రాజమందిరము జొచ్చెను. శ్రీకృష్ణుఁడది తెలిసికొని భక్తునిఁ దన తూగుటుయ్యాల నాసీనుం గావించి, సేమం బరసి, లచ్చియు వెఱగందఁ గొన్ని యటుకుల భుజించి, సంపద నిచ్చితి ననియెను. అతఁ డింటికి వెళ్ళుసరికి యాతని యిల్లు సంపదభిరామంబై యుండెను. అంతంబున నతఁడు ముక్తినందెను. శ్రీహరి భక్తవాత్సల్యమునకుఁ బారము లేదుగదా!

—:నారాయణకవచము:—

అమరావతి నేలెడు మహేంద్రుండు నిండుకొల్వైన నుండ నొకనాడు దేవతామంత్రి యగు బృహస్పతి యటకుఁ బోయిన నింద్రుండు రత్నసింహాసనమునుండి లేవక యట్టె కూర్చుండుటచే నాతడు గినిసి గిఱుక్కున సభ వెడలిపోయి పదంపడి బ్రతిమాలుదమని యెన్నిమార్గములు యత్నించిన నధ్యాత్మమాయచే నాతని కదృశ్యుండగుచుండెను. ఈ యుదంతము రాక్షసులు తెలిసికొన్నవారై వారల గురువగు శుక్రాచార్యుల నాశ్రయించి తద్వాత్సల్యతను బల

శత్రురంటగు మంత్రసంపద వదలి మహాబలులై దివిజులు మొదటి కండఱైరి. వృత్రాసురవధ కిదే పూర్వగాధ. బ్రహ్మదేవునికడ కరిగిన సురల కతండీ తెఱంగంతయు విన్నవించి యభయం బొసంగి త్వష్టయను మునువునకు దైత్యానుజయగు రచన వలనఁ బడసిన విశ్వరూపుండను బలగువానికడకు వెళ్లుట కర్తవ్యంబని తామును బయలుదేరి యతనియొద్దకుఁ జనిన వయువినయముల నాతని నాశ్రయించి తదనుగ్రహము వలన దివిజపాలకుఁడగు నింద్రునికి బోధ జేసెను. భార్గవుల విద్యను భేదింపఁజేసెడి నారాయణాఖ్యమైన కవచము నెఱుంగఁజేసెను. నారాయణాఖ్య కవచమును తయారుజేసి యింద్రుడు యథావిధిగా మంత్రపునశ్చరణ వలనఁ బరమేశ్వరునిఁ దన భావమున నిల్పి యీ మంత్రరాజంబు నిట్లని పఠించెను. "గరుడవాహనుడును, శంఖుచక్రగదాధారియు, నఖిలయావరాగ సంభవశాలియు, కేశవాది నామయుతుండును, శేషద్వైపాయన బుద్ధనామ్ముండు నగు నా శ్రీ మహావిష్ణువునకు నమోవాకము. నాకు శత్రుసంహారియై, పాపగ్రహ సర్పవన్యమృగాది భయములు దరిఁ జేరనీక, లోకభయంకరాట్టహాసవదనుండగుచుఁ జగత్సంహార కాలగర్జనాదుల నా శత్రుకోటి ఖండించుచు రోగాద్యుపద్రవముల బారద్రోలునట్లా శ్రీహరి సహాయుండగుగాక" అని పలికి ధ్యానముచేసి యా విద్యను ధరించి యా మహిమను శాత్రవుల యుక్కడంగించెను. ఇదిపఠించి ధారణగన్నవారు ఘోరరణ దుష్కర్మ రోగ క్లేశములఁ బాసి సుఖంబునొందుదురు.

—:గజేంద్రమోక్షణము:—

తామసుండను నాలుగవ మనవు కాలమున శ్రీహరి భక్తి పారవశ్యయగు కరిని గాచెను. త్రికూటపర్వతము సమస్త వృక్ష

—:కుచేలుఁడు:—

ఈతడు విప్రుడు. కృష్ణుని బాల్యసఖుడు. హరిసేవాతత్పరుఁడు. దారిద్ర్యము తన్నెంత బాధించినను నితరుల నిబ్బందిపెట్టక యదృచ్ఛాలాభసంతుష్టి నొందు నపరసంతోషి. శ్రీకృష్ణునికడకేగి దారిద్ర్యబాధఁ బాపుకొని యాకటిచిచ్చుచేఁ గృశించు శిశువుల యసువులఁ గాపాడుమను, సాధ్వీమణియు వంశాభిజాత్య యగు నిజభార్య బలుకులుం గని, విపద్దశయందున్న ఆతనిభక్తు నతడు రక్షించునని నమ్మి, కష్టమునను భిడియము నాఁ ద్వారకం బ్రవేశించి, తోడనున్న యడుకుల మూటఁగట్టుకొని రాజమందిరము జొచ్చెను. శ్రీకృష్ణుఁడది తెలిసికొని భక్తునిఁ దన తూగుటుయ్యెల నాసీనుం గావించి, సేమం బరసి, లచ్చియు వెఱగందఁ గొన్ని యటుకుల భుజించి, సంపద నిచ్చితి ననియెను. అతఁ డింటికి వెళ్ళుసరికి యాతని యిల్లు సంపదభిరామంబై యుండెను. అంతంబున నతడు ముక్తినందెను. శ్రీహరి భక్తవాత్సల్యమునకుఁ బారము లేదుగదా!

—:నారాయణ కవచము:—

అమరావతి నేలెడు మహేంద్రుండు నిండుకొలువున నుండ నొకనాడు దేవతామంత్రి యగు బృహస్పతి యటకుఁ బోయిన నింద్రుండు రత్నసింహాసనమునుండి లేవక యట్టె కూర్చుండుటచే నాతడు గినిసి గిఱుక్కున సభ వెడలిపోయి పరంపడి బ్రతిమాలుద మని యెన్నిమారులు యత్నించిన నధ్యాత్మమాయచే నాతని కదృశ్యుండగుచుండెను. ఈ యుదంతము రాక్షసులు తెలిసికొన్నవారై వారల గురువగు శుక్రాచార్యుల నాశ్రయించి తద్వాత్సల్యతను బల

శత్రురంబగు మంత్రసంపద వడసి మహాబలులై దివిజులు మీదికి దండెత్తిరి. వృత్రాసురవధ కిదే పూర్వగాధ. బ్రహ్మదేవునికడ కరిగిన సురల కతంబడి తెలియంగంతయు విన్నవించి యభయంబొసంగి త్వష్టయను మనువునకు దైత్యానుజ యగు రచన వలనం బడసిన విశ్వరూపుండను బలుగు వానికడకు వెళ్లుట కర్తవ్యంబని తామును బయలుదేరి యతనియొద్దకుం జనిన నయవినయముల నాతని నాశ్రయించి తదనుగ్రహము వలన దివిజపాలకుండగు నింద్రునికి బోధ చేసెను. భార్గవుల విద్యను భేదింపం జేసెడి నారాయణాఖ్యమైన కవచము నెఱుంగంజేసెను. నారాయణాఖ్య కవచమును తయారుచేసి యింద్రుడు యథావిధిగా మంత్రపునశ్చరణ వలనం బరమేశ్వరునిం దన భావమునవిల్పి యీ మంత్రరాజంబు నిట్లని పఠించెను. "గరుడవాహనుండును, శంఖుచక్రగదాధారియు, సకలయవతార సంభవశాలియు, కేశవాది నామయుతుండును, శేషద్వైపాయన బుద్ధనాముండు నగు నా శ్రీ మహావిష్ణువునకు నమోవాకము. నాకు శత్రుసంహారియై, పాపగ్రహ సర్పవన్యమృగాది భయములు దరిం జేరనీక, లోకభయంకరాట్టహాసవదనుండగుచుం జగత్సంహార కాలగర్జనాదుల నా శత్రుకోటి ఖండించుచు రోగాద్యుపద్రవముల పారద్రోలునట్లా శ్రీహరి సహాయుండగుగాక" అని పలికి ధ్యానముచేసి యా విద్యను ధరించి యా మహిమను శాత్రవుల యుక్కడంగించెను. ఇదికతించి ధారణగన్న వారు ఘోరరణ దుష్కర్మ రోగ క్లేశములం బాసి సుఖంబునొందుదురు.

—:గజేంద్ర మోక్షణము:—

తామసుండను నాలుగవ మనువు కాలమున శ్రీహరి భక్తి పారవశ్య యగు గరిని గాంచెను. త్రికూటపర్వతము సమస్త వృక్ష

శుక పిక వ్యాఘ్ర సింహ గజ కిటాది సమ్మిళితంబై యుండునెడ నొక
శాఖాదొక కరినాథుడు నిజభార్యలగు నాడు యేనుగులతోఁ గూడ
బయలువెడలి మహాట్టహాసంబుగ నతిభీకరంబై మార్గము తప్పి పోవుచు
నొక్క సరోవరము గాంచి తృష్ణాతురమై జలంబుల నడుగిడ నొక
మకరం బొడిసి పట్టుకొని పాదము నిటునటుఁ గదలనీకఁ దీయుచుండెను.
గజేంద్ర మంతఁ గొట్టుకొన్నను గాళ్లాడిరాక నిట్లుఁ గరిమకరులకు
వేయివత్సరంబులు పోరు జరిగెను. ఆడుగజములు కొన్నిరోజులు మగ
గజము వచ్చునేమో యని చేసి యుండినవి. మకరిని జయించుట
దుస్సాధ్యమనియును దన కుండెడి జవసత్వములు రిత్త యగుచున్న
వనియు దంతినాథుఁ డెంచి "ఇక శ్రీనాథుడే నాకు దిక్కు. చాల
కాలము గరిణీనాథుండనై యిచ్చట కీ బాధల నొందు యోగమున
వచ్చితిని. ఈ జగత్తునకైన మూలకారణునే సేవించెద. లీలాభోగుం
డును, శాంతుండును, నిర్వాణభర్తయును, గలదు గలండనెడువా
డును, దీనబంధుండును, విశ్వాత్ముండును, కమలాక్షుండును నగు
నా వైకుంఠనిలయుఁడు నన్ను రక్షింపడా" యనునంత శ్రీహరి యది
విని, గజప్రాణావనోత్సాహియై, సిరికిం జెప్పక, శంఖుచక్రముల
జేపట్టక గరుడవాహనుండై బయలువెడలి తన సుదర్శనచక్రమును
బనిచె. అంత నయ్యది మకరి గళ త్రుంచె. నాకవాసులెల్లరు నాశ్చ
ర్యముగ నిదేమో యని చూచి నవ్విరి. గజరాజు హరి స్పర్శనమున
దొల్లింటి యింద్రద్యుమ్నరాజై హరిసన్నిధిసేవకు ముక్తిగనెను.

—:మత్స్యావతార కథ:—

శ్రీహరి కృపావిశేషంబున నీ మహాకల్పంబున వివస్వతుండను
బలిగిన సూర్యునకు శ్రాద్ధదేవుండను జన్మించి సత్యవ్రతమను పదంబు

మత్స్యావతారకథ

వెడసిన సత్యవ్రతుండను ద్రవిడదేశపురాజు, పోయిన కల్పాంతకాల
మున నొక యేటియొద్దున నారాయణుని గూర్చి యుగ్రమగు తపంబు
సేయుచు, నా కృతమాలికా నదీతీరమున పితరులకు తర్పణంబుగా జల
తర్పణంబు గావించుచుండ, దోయిట నొక్క చిల్లమీనంబు చిక్కు
వడ రా జులికిపడి దానిని గ్రక్కున నీట విడిచెను. అప్పుడా జల
పోతంబు పల్లెకాండ్రు [illegible] జాలకాండ్రు పట్టుకొని వధి
యించినందున [illegible] దప్పించుకొను [illegible] చెప్పెను.
మఱియుఁ దన్ను రక్షింపుమని [illegible] సల
లలో బడకుండ జేయుమని వేడ నా [illegible] కరుణ
మెఱయు దానిని గొనివచ్చి యొక [illegible] యుం
డిడెను. ఒక రాత్రికాలమున [illegible] పెద్దదై యది
యొకగోలెలోఁ దన్నుంచుమని [illegible] చెప్పెను.
ముహూర్తమాత్రంబున [illegible] డొక్క
హ్రదంబునందును, అదియును [illegible] విస్తీర్ణ మగుటయు
గాగా దాని నొక మహార్ణవమున నుంచెను. సత్యవ్రతుం డిటువంటి
ఘనంబుల నెన్నడు జూడనని యిది సర్వాది శ్రీహరి మత్స్యావతార
పురుషత్వమనియుఁ, దాను భక్తుడననియు దన్ను రక్షింపవలసిన దని
యు సన్నుతిసేయ నా మీనరూపుండైన హరి దాను మత్స్యావ
తారం బెత్తినకతంబు బ్రహ్మదేవునికి రాత్రికాలంబు ప్రాప్తించనున్న
దనియు నిక నేడవరాత్రంబునఁ బ్రళయంబు సంభవించి భూర్భువాది
లోకంబు లబ్ధిలోన మునుంగు ననియు నొక నావ వచ్చుననియు,
నం దోషధులును వేదములును సప్తర్షులును గూర్చుండుదురనియు
దానిపైఁ దా నాసీనుండు గా వచ్చునని చెప్పెను. బ్రహ్మకు రాత్రి
యగుడు గల్పాంతరమున గోటిసూర్యు లుదయించి మేఘములు కూడి
గొప్ప వాన కురిసి పెనుగాలివీచ సముద్రముపొంగి జగమంతయు జల

[illegible]ంబుగాఁగ హయగ్రీవుడనువాడు బ్రహ్మముఖంబునఁ గలవేదముల [illegible] నిదురవోవుచుండ, ముచ్చిలి యెందేని దాఁచెను. భక్తపరాధీనుండగు హరి నా సత్యవ్రతుఁడు దలంచి, నారాయణాస్త్రసేవ మందిన నావను గని మహర్షులు దాను నెక్కి విత్తనముల మూటఁ నంగు బదవైమనంత యుందటి మీనావతారుని గని యతని నభినందించు నెడ నా హరి మునికి నతపంబున సాంఖ్యయోగము దెల్పెడు పురాణసంహిత నుపదేశించె. హయగ్రీవుని జంపి బ్రహ్మ మేల్కాంచు నప్పటికి కతనికి హరి వేదములు దెచ్చి యిచ్చెను. సత్యవ్రతుఁడా జలధి హరికృపాబలంబున బ్రదికి మనువయ్యెను. జలజాక్షుని సేవ అట్టిది.

—:సుభద్రా పరిణయము:—

సుభద్ర కృష్ణబలరాములకు సహోదరి. బలరాముడు సుభద్ర నొక కౌరవనీయుని కిచ్చి వివాహ మొనర్పవలయునను నుద్దేశమున నుండెను. ద్రౌపదీపరిణయానంతరమునఁ బాండవు లింద్రప్రస్థంబున సుఖాన రాజ్యమేలుచుండి కొండొక కారణమున నర్జునుడు పండ్రెండేండ్లవఱకు బురంబు విడిచి దేశసంచారము గావించుచుండెను తుద కాతఁడు ద్వారకం బ్రవేశించెను. యాదవు లాతని విశేషముగ సత్కరించిరి. యాదవు లొకప్పుడు రైవతకపర్వతమున నొక మహోత్సవమును బ్రారంభించిరి. అందు యదువీరులును యదువంశస్త్రీలును వచ్చియుండిరి. ఇతరస్త్రీలతోఁ బాటు మన సుభద్రయు నప్పటి బాలికయై వచ్చియుండెను అర్జును డామెను జూచి ముగ్ధుఁడు కాఁగ నయ్యది కృష్ణుడు కనిపెట్టి "నీయట్టి వనచరునికి గూడ మన్మథసాయకములకు లోనగుటయేనా" యనునంత నాత డపరాధమున కొప్పుకొని "బావా! సుభద్ర నాకు భార్యయగు నట్లని" మేనమామ కూతునకు కృష్ణుని యడిగెను. అతడు క్షత్రియుల కన్యాస్వయంవర,

ప్రాజాపత్యాసురంబులను నాలుగువిధముల వివాహంబు లున్నవియు, నర్జునునివంటి తేజస్సులకు నాసురంబె యుత్తమమగుయు నర్జాన సుభద్రయు యశస్వి యగుట కెట్టి సందేహము లేదనియు జెప్పెను. అర్జును డింతలోనుండి ధ్యానధూగగా ప్రచ్ఛన్నవేషధారియై యుండెను. సుభద్రార్జునుల కన్యోన్యానురాగము వృద్ధియగుచుండెను. ఇట్లుండ నొకనాడు సుభద్ర బంధువులం గూడి యొక దేవతామహోత్సవంబు నిమిత్తంబున పురంబు వెడలియుండునెడ నర్జునం డది చూచి దాయంజసి కృష్ణబలరామాదులు చూచుచుండ దన రథంబుపై సుభద్రను గూర్చుండబెట్టుకొని గగనమార్గంబున రాక్షసవివాహమునం గొంపోవుచుండ యాదవులు దాని గుర్తించి యాతనితో సమరము సల్పిరి. అందు యాదవులోడిరి. బలరాముడంతట కృష్ణునితో నందలి న్యాయ మేమని ప్రశంసింప సత్పాత్రుడగు వరుడు దొరికినప్పు డంతకన్న మనకు గావలసిన దేమని చెప్పెను. తరువాత శాస్త్రోక్తముగ వివాహమయ్యెను. గొప్ప అరణముల నామెకు బంపిరి. అభిమన్యుడు సుభద్రార్జునుల కుదయించెను.

నృగమహారాజు

శ్రీకృష్ణుని తనూజులగు రతీశ్వర, సాంబ, గద, చారు, చారుభాను లాదిగా గలవారును యదుకుమారులు గొందఱును గలసి యుద్యానవనమున కతివైభవమున నేగి యిచ్ఛామెంయిం గొంతతడవు ప్రవర్తింప పిపాసాయత్తచిత్తంబున జలంబుల నన్వేషించుచు, జలరహితంబగు నొకకూపంబు బొడగాంచి, యందు విపులంబగు మేను నొప్పు నొక యూసరవెల్లిం గాంచి విస్మయచిత్తులై దాని నివ్వలకు వెడలింప మనుకొని బరువెత్తి, ఘనపాశముల గట్టి యా నూతిలోను పైనుండి కొట్టుచుండిరి. దాని నివలకు దీయలేక విసిగివేసరి తుద

అని, యాయుదంతంబు శ్రీకృష్ణున కెఱింగించిరి. జలశూన్య మగు నక్కూపంబుకడకు శ్రీకృష్ణుఁడరిగి, దాని నవలీలగ నెడమచేతితో నివలకు దీసియుంచుటతో నదిఁ గాంచనసన్నిభశరీరుండగు నొక పురుషుఁ డయ్యెను. నీవృత్తాంత మేమని మాధవుఁడు ప్రశ్నింపఁగ, నతఁడు "గోవిందా! నే నిక్ష్వాకుతనయుఁడను. నృగుఁడను. దీనజనుల నర్థిఁ బ్రోచుచు సామంతరాజులు నన్నుఁ గొల్వఁ జతురంతభూభార నిర్వాహకుఁడనై మనుచుంటిని. తిన్నఁ దాఁ బొగడుకొన్నఁ బాఁకు ముందురు గాని, హిమవారికణంబులైనఁ గణుతిఁ బసగును గాని, నేను విప్రుల కిచ్చిన గోగణంబులు లెక్కపెట్టఁజాలను. న్యాయార్జితవిత్తంబున వాపీకూపతటాకదేవాలయారామాది ప్రతిష్ఠలం గావించి షోడశమహాదానంబుల సల్పుచు నొక దివసంబునఁ గాశ్యపుఁడను విప్రునికి నే నొసంగిన గో వొకనాఁడు తప్పిజారి తిరుగ నామందలోఁ గలియ దాని నెఱుంగక నాగోవును వేఱొక బ్రాహ్మణునకు నీయఁ గాశ్యపుఁడు వచ్చి నా గోవు నొరుల కిచ్చు టేటిన్యాయ మనుచు నంత నేనును దానిని యొసంగుటయ్యెఁ గావున నొక లక్ష గోవుల నిత్తునంటిని. నాకా యావే గాని యొండొక ఆవు పనికిరాదని యతఁడును, పోనీ రెండవబ్రాహ్మణుఁ డిచ్చునేమో యని యడిగిన నాతఁడు దానిని మాత్ర మివ్వనుగాక యివ్వనని పలుక, నంత గాలపరిపక్వంబుగాఁగ, నేను మృతినొందగా, దండధరులు నన్ను యమునికడకుఁ గొంపోవ, విప్రుని యెడఁ జేసినఁ బాపమున కూసరవెల్లినై యుండుమని యీజన్మంబు నొసంగి మాధవు కరస్పర్శనమున ముక్తి గందు నని హితవు చెప్పెను. అంత నే నిట్టులైతి" నని యెఱుఁగిసల్లు వినెడి వారితోఁ జెప్పెను. మాధవుఁ డంత సహచరులతో విప్రధనము విషతుల్యమనియును, విప్రధనహరణము కుంభీపాకనరకమును సమకూర్చుననియు, విప్రధనము హరింప రాజులకుఁ దగని యగు ననియెను.





